# ముున్సిపల్ చైర్‌పర్సన్‌పై కేసు

**తాండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం తాండూరులో జరిగిన శివాజీ జయంతి ముగింపు ఉత్సవాలలో పోలీసులు విధులకు ఆటంకం కలిగించారని మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ రాము, మరికొందరిపై కేసుల నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శివాజీ జయంతి ముగింపు ఉత్సవాలలో పోలీసు శాఖ ఆదేశాలను పాటించకుండా అక్కడ ఉన్న జన సమూహాన్ని రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేస్తూ పోలీసు శాఖ డౌన్ డౌన్, డిఎస్పీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ విధులకు ఆటంకం కలిగించిన విషయంలో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ వెల్లడించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# గంజాయి,గుడుంబాలను నివారిద్దాం

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లా పోలీసు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో నిర్వహించిన కో ఆర్డినేషన్ సమావేశానికి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ..జిల్లాలో గంజాయి,గుడుంబాల నిర్మూలన మరియు ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు వచ్చే అక్రమ కల్తీ మధ్యం రవాణాలు లక్ష్యంగా కొ ఆర్డినేషన్ మీటింగ్ ముఖ్య లక్ష్యమని అన్నారు.జిల్లాలో ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు కలిసి కట్టుగా పని చేసి జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చాలని,గుడుంబా మరియు ఇతర అక్రమ కల్తీ మధ్యం సేవించడం వలన ప్రజల ప్రాణాలకే హాని కావున వాటిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఇతర రాష్ట్ర నుండి వచ్చే కల్తీ మధ్యం మరియు గుడుంబా తయారీకి ఉపయోగ పడే నల్ల బెల్లం మొదలగు వాటిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటి రవాణా జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గంజాయి,గుడుంబా మరియు కల్లీ మధ్యం పైన ఎక్సైజ్,మరియు పోలీస్ అధికారులు కలిసి దాడులు చేయడం జరుగుతుందని పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు కలిసి పనిచేసినప్పుడే జిల్లాలో పూర్తిగా గంజాయి,గుడుంబాలను మరియు కల్లీ మధ్యంలను అరికట్టవచ్చు,కో ఆర్డినేషన్ మీటింగ్‌ల ద్వారా అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా పని చేయుటకు అవకాశం ఉటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిపి అదనపు ఎస్పీ మురళీధర్ ,ఎక్సైజ్ శాఖ డిపిఈఓ ఎస్.నవీన్ చంద్ర,జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ జే.ధన్వంత్ రెడ్డి,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ తిరుపతి రాజు,వికారాబాద్ ఎక్సైజ్ స్టేషన్ అధికారిని జిలానీ బేగం,కొడంగల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సైదులు ,మోమిన్ పేట్టు ఎక్సైజ్ అధికారి శ్రీలత,ఇతర అధికారులు ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు

### వికారాబాద్ కలెక్టరేట్‌లో

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించవలసినదిగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్,జడ్పి సిఈఓ జానకిరెడ్డి ,డిఆర్‌డిఓ కృష్ణన్ ,డిపిఓ తరుణ్ కుమార్‌లతో కలసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. .ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్ధమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 230 విజ్ఞప్తులను స్వీకరించారు.అంతకుముందు జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ...పద్ధతి ప్రకారంగా వీధులు నిర్వహించేందుకు విద్యాశాఖ తప్ప అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సోమవారం నుండి అటెండెన్స్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మంగళవారం నుండి వందశాతం అటెండెన్‌నస యాప్ ద్వారానే నమోదు చేయాలని సూచించారు.వివిధ శాఖలలో ఏలాంటి ఫైల్స్ పెండింగ్ ఉండకూడదని,ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్‌లు జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను, ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండ సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 47దరఖాస్తులు అందినట్లు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను, వినతులను, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా ప్రజావాణిలో వచ్చిన వాటిని పరిష్కరించటానికి అధికారులు స్పందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం



అగ్నిగుండంలో నిప్పులపై నడుస్తున్న శివభక్తుడు

**ఆమనగల్లు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాంనుంతల గ్రామపంచాయతీలోని అయ్యసాగరం అటవీక్షేత్రంలో త్రిపురాంతకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. సోమవారం తెల్లవారు జామున 5గంటలకు అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది అగ్నిగుండం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. భక్తిశ్రద్ధల మధ్య అగ్నిగుండం ప్రశాంతంగా ముగిసింది. దీంతో శివనామస్మరణ అటవీక్షేత్రంలో మారుమ్రోగింది.

# జిల్లాలో కొనసాగుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

### -కొత్తగా చేపట్టే అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు బ్రేక్..?

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉపాధ్యాయ (టీచర్స్) ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీలలో కొత్తగా చేపట్టె అభివృద్ధి పనులకు, ప్రారంభోత్సవాలకు బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ జిల్లాలోని కొన్ని మండలాల్లో, మున్సిపాల్టీలలో రాజకీయ నాయకుల ప్లెక్సీలు, కటౌట్లు కనిపిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం చూసిచూడనట్లు పోతుంది. భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం టీచర్స్ ఎన్నికల ఘట్టం పూర్తి జరిగే వరకు ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్లెక్సీలు, కటౌట్లు తొలిగించాల్సిన అవసరం ఉంది. గ్రామపంచాయతీలు,మండలాలు, మున్సిపాల్టీల పరిధిల్లో అధికార యంత్రాంగం పరిశీలించి ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండ నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అయితే మార్చి 13వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న మేడ్చల్-మల్కాజ్‌గిరిలో జిల్లాలోనూ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉంది. ఈ నెల 23వ తేదీ వరకు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. 24న స్క్రూట్నీ చేపట్టనున్నారు. అయితే నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీ గడువు ఉంది. వచ్చె నెల మార్చి 13వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది. అయితే ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన (టీచర్స్ ఎమ్మెల్సీగా) కె.జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌ల టీచర్స్ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మార్చి నెలాఖరుతో టీచర్స్ ఎమ్మెల్సీగా ఉన్న కె.జనార్ధన్‌రెడ్డి పదవీకాలం ముగస్తుండటంతో ఈ పదవికి ఎన్నికల కమిషన్ ఎన్నికలను నిర్వహిస్తుంది. వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు టీచర్స్ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేయటానికి సిద్దం అవుతున్నారు. ఇప్పటికే నామినేసన్ల పర్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభ్యర్థుల గెలుపు కోసం మండలాల్లో, మున్సిపాల్టీలల్లో పాఠశాలలు, విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసిప్రచారాలు కొనసాగిస్తున్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

**పెద్దేముల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
ఎవరు కూడా అధైర్య పడవద్దు తాము అన్ని విధాలుగా అండగా ఉండి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి చిరు వ్యాపారులకు హమి ఇచ్చారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ చౌరాస్తాలోని రొడ్డుకు ఇరువైపుల ఉన్న డబ్బాలను ఈ నెల 23 వరకు తొలగించాలని డిఎల్‌పిఓ నోటీసులు జారీ చేయడంతో చిరు వ్యాపారులు సోమవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని కలిసి డబ్బాలను యదావిదిగా కొనసాగేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించగా ఆయన పై విధంగా స్పందించారు. తాము గత ముప్పై సంవత్సరాలుగా డబ్బాలలో వ్యాపారం చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, గ్రామపంచాయతీకి కూడా పన్నులు చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటికి దారి ఉన్నా, కావాలనే తమ డబ్బాలను తీయించి తమ జీవనోపాధిని దెబ్బ తీసెందుకు పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసి తమపై వత్తిడి చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అట్టి డబ్బాలపై సుమారు 60 కుటుంబాలు జీవనోపాధిని కొనసాగిస్తున్నాయని గుర్తుచేశారు. కోటపల్లి కాలువలపై అనుమతులు లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా అక్రమంగా సిమెంటు బెడ్లు వేసుకున్నారని ఎమ్మెల్యేకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ డబ్బాలు యదావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కూడా అధైర్య పడ్డవద్దని భరోసా కల్పించారు. కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని పరిశీలించి భాద్యులపై చర్యలు తీసుకునేలా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్‌కు, డిఎల్‌పిఓ, యంపిడిఓకు పిర్యాదు చేసినట్లు చిరు వ్యాపారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, సర్పంచ్ ఆర్,శ్రావన్, వార్డు మెంబర్ కిరన్, చెక్క ఆనందం, నాగేందర్, ఇబ్రాహీం, ఎంగూరు బాలప్ప,చిరువ్యాపారులు ధన్‌రాజ్, స్వామిదాసు, వాజ్‌పాయి అనంతయ్య,అంజి నాయి, తాడి చంద్రప్ప, సంగెం రాజు, ఎల్లప్ప, గౌస్, సిరాసత్, వజీర్,డి.రాజు,బాబా, బషీర్,యాదప్ప పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న చిరు వ్యాపారులు,గ్రామస్థులు

# ఘనంగా శ్రీ రామలింగేశ్వరస్వామి వసంతోత్సవం,పుష్పయాగం



కీసరగుట్టలో శివలింగానికి మొక్కుతున్న శివ భక్తురాలు



స్వామివారి విమాన రథోత్సవం



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

**కీసర,ఫిబ్రవరి20,ప్రభాతవార్తః**
కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మాఘ బహుళ అమావాస్య సందర్భంగా నగరం నలు మూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం,సామూహిక అభిషేకాలు (కళ్యాణమండపంలో), తైలాభిషేకం, అన్నాభిషేకం,ప్రతోషకాల పూజ,నీరాజన,మంత్రపుష్పం, వసంతోత్సవం, పుష్పయాగము తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి.స్వయంభూ శ్రీ రామలింగేశ్వరుడిని దర్శించుకుని ఆలయ రాజగోపురం ముందు ఉన్న శివ లింగాలకు అభిషేకాలు,పూజలు నిర్వహించారు.భక్తులకు ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం,వంశరాజ్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో అన్నదానం సౌకర్యం కల్పించారు.

### ఘనంగా స్వామివారి విమాన రథోత్సవంః

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వామి మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి విమాన రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.శివనామస్మరణతో భక్తులు రథాన్ని లాగుతూ శ్రీ రామలింగేశ్వరుడిని ఊరేగించారు.అంతకు ముందు టిటిడి వేద పాఠశాల ఆగమశాస్త్రి పండితులు గణపతిశర్మ పర్యవేక్షణలో వేద విద్యార్దులు రధాంగ హోమం, దిష్టికుంభం పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,ఈఓ సుధాకర్‌రెడ్డి,వంశపారం పర్య ధర్మకర్తలు తటాకం నారాయణశర్మ,ఉమాపతిశర్మ,నాగలింగంశర్మ తదితరులు పాల్గొన్నారు.

### నేటితో బ్రహ్మోత్సవాలు ముగింపు ః

బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం,సామూహిక అభిషేకం,రుద్రస్వాహకార హోమం,క్షేత్ర దిగ్బలి,పూర్ణాహుతి,వేద ఆశీర్వచనము తదితర పూజా కార్యక్రమాలతో మహశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

# కుటుంబ పాలనను తరిమికొడదాం

**-టీపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**-అడుగడుగునా హాథ్ సే హాథ్ జోడయాత్రకు ప్రజలు బ్రహ్మరథం**
**-గ్రామ గ్రామాన వీర్లపల్లి శంకర్‌కు ఘన స్వాగతాలు**



గ్రామస్తులతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త):**
రాష్ట్రంలో ప్రస్తుతం కుటుంబ నియంత పాలన కొనసాగుతుందని, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని టిపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అధికార బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను ఆదర్శంగా తీసుకుని టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో యాత్రను షాద్‌నగర్ నియోజకవర్గంలో టిపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ దిగ్విజయంగ కొనసాగిస్తున్నారు. హాథ్ హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి, కిషన్‌నగర్, విఠ్యాల, విఠ్యాలతాండ తదితర గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఆశన్నగౌడ్ ఆద్వర్యంలో పాదయాత్రను కొనసాగించారు. ప్రతి గ్రామంలో అడుగడుగునా వీర్లపల్లి శంకర్‌కు ప్రజలు బోట్టు పెట్టి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ గ్రామాన గడపగడపకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని ప్రజలకు వివరిస్తు ముందుకు వెల్తున్నారు. అదేవిదంగ అధికార బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సైతం క్షుణ్ణంగా వివరిస్తున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్థానిక మిడియాతో మాట్లాడుతూ కుటుంబ పాలను తరిమి కొడదాం కాంగ్రెస్ జెండాను ఎగురావేదాం అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్తున్నామని ఆయన పెర్కోన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తున్నామనని అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దెవ చేశారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ బీద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్‌లు సరిగ్గా ఇవ్వలేదని నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఎస్సి కార్పోరేషన్ నిధులు లేవని, ధళిత బందు సరిగ్గా అమలు చేయలేకపోయిందని మైనార్టిలకు 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ ఏ వర్గానికి సరైన న్యాయం చేయలేకపోయిందని ఆయన వియర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అరోగ్యశ్రీ, ఇందిరమ్మఇళ్లు, ఉద్యోగాలు, విద్యార్థులకు ఫిజు రియంబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని ఆయన ప్రజలకు వివరించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి మరో అవకాశం రాబోతుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కెసిఆర్ నియంత పాలనను తరివమి కొడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కిసాన్ కాంగ్రెస్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళ కాంగ్రెస్, ఎస్సి సెల్, ఎస్‌టి సెల్, మైనార్టి సెల్, బీసి సెల్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

# కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి

### -శక్తి కేంద్రాల కార్నర్ సమావేశం
### -పాల్గొన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**మొయినాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలోకి చేరవేయాలని మాజి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు, అదివారం మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ గ్రామంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మామిడి మధుసుదన్ రెడ్డి అధ్యక్షతన శక్తి కేంద్రాల కార్నర్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా చేవెళ్ల పార్లమెంట్ మాజి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హజరాయ్యారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడి ప్రజల కొసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రం రాకముందు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఏమిచెప్పాడో, ఇప్పుడు ప్రజలను మోసం చేసి ఎలా కొట్లు కూడగట్టుకున్నాడో తెలిపారు, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్దిచెప్తారని అన్నారు, త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు, ఈ కార్యాక్రమంలో చేవెళ్ల అసెంబ్లి ఇన్చార్జీ కజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యాదర్శి ఉమారాణి, జిల్లా ఉపాధ్యాక్షులు జంగారెడ్డి, మాజి ఉపాధ్యాక్షులు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహరెడ్డి, ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు వెంకటేష్, ఒబిసి మోర్చ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, యూవమోర్చ మండల ప్రధానకార్యాదర్శి శ్రీపాల్ రెడ్డి, పార్టీ ప్రధానకార్యాదర్శి, రాజమల్లేష్, రాజుగౌడ్, సుదాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరాములు, శ్రీనివాస్‌గౌడ్, దర్గ మహేందర్, యువమోర్చ నాయకులు శివకుమార్, రవిందర్ రెడ్డి, నవీన్, శ్రీపాల్ రెడ్డి, చెంద్రశేఖర్ రెడ్డి, అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి మహేందర్, శ్రీకాంత్, మండల కార్యాదర్శి శ్రీకాంత్ గౌడ్ మరియు మండల నాయకులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## వైకుంఠదామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు


బోరు వేయిస్తున్న సర్పంచ్

**కొత్తూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలోని వైకుంఠదామంలో నీళ్ల కొరతను తీర్చేందుక గ్రామ సర్పంచ్ అజయ్‌నాయక్ తన సొంత ఖర్చులతో బోరుబావిని తవ్వించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైకుంఠదామానికి సంబంధించి గ్రామ ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు తన తల్లి జ్ఞాపకార్ధంగా సొంత ఖర్చులతో ఈ బోరు వేయించామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, గ్రామ పెద్దలు బిచ్చనాయక్, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయక్, కోటియా నాయక్, వార్డు సభ్యులు గోపాల్, యువనాయకులు సతీష్‌గుప్తా, నరేష్‌నాయక్, కుమార్ నాయక్, నరేష్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.

## అన్నోజిగూడలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి


అన్నోజిగూడలో జరిగిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, సంతోశ్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి టీఎస్ యుటీఎఫ్ నాయకులు పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని యుటీఎఫ్ నాయకులు గౌరారం గోపాల్ అన్నారు. సోమవారం నాడు మాణిక్‌రెడ్డి ఎమ్మెల్సీ నామినేషన్ వేసిన అనంతరం ధర్నాచౌక్‌లో సభను నిర్వహించడం జరిగిందన్నారు. మండలం నుండి భారీసంఖ్యలో సభకు తరలివెళ్ళడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మల్లికార్జున్, బసప్ప, ముత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని మందులు అమ్మితే డీలర్‌పై కఠిన చర్యలు
### -ఎఓ పద్మావతి


స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ పరమేశ్వర ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణంను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు, ఉన్న స్టాక్‌ను పరిశీలించడం జరిగిందని, యాసంగి సీజన్‌కు సంబంధించిన అవసరమైన ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని వారు అన్నారు. ప్రభుత్వ అనుమతి లేని బయోప్రోడక్ట్స్, పురుగుల మందులు డీలర్లు అమ్మినచో అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువులను ఈపాస్ ద్వార మాత్రమే అమ్మాలని, రైతులకు బిల్లును తప్పనిసరిగా ఇవ్వలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో వరిపంటలను పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రేణుక, రైతులు పాల్గొన్నారు.

## దళితబంధును ప్రతి ఒక్క పేదలకు ఇవ్వాలి

**షాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** దళితబంధును అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇవ్వాలని తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షుడు మల్కి భీంరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ....తెలంగాణ బడ్జెట్‌లో కేటాయించిన దళితబంధు నిధులు వెంటనే విడుదల చేసి లబ్దిదారులను గుర్తించి పంపిణీ చేయాలన్నారు. ఈనెల 21 మంగళవారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న వచ్చి జయప్రదం చేయాలన్నారు.

## దృష్టిలోపాల నివారణకు కంటివెలుగు : చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కంటివెలుగు శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కళ్లజోళ్లు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 8వ వార్డులోని కొండాపూర్‌లో సోమవారం కంటివెలుగు కార్యక్రమం రెండోవిడత చేపట్టిన నేత్ర శిభిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు శిభిరాన్ని సందర్శించి కంటిపరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లను అందజేశారు. కంటిచూపు సమస్యలను అధిగమించేందుకు కంటివెలుగు శిభిరం దోహదపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, చిల్కూరి హేమలత, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, వైద్యులు ఫణీందర్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ విమల, అప్తమాలజిస్ట్ శిరీష, ఎఎన్‌ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు మేఘమాల, లక్ష్మి, వార్డుఇంచార్జ్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.


కొండాపూర్‌లో కంటివెలుగు శిభిరాన్ని సందర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

# శ్రీలక్ష్మీనరసింహస్వామి అఖండజ్యోతియాత్రకు స్వాగతం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి అఖండజ్యోతి యాత్రకు ఘట్‌కేసర్‌లో ఘనంగా స్వాగతం పలికారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా హైదరాబాద్ బర్కత్‌పుర చౌరస్తాలోని యాదగిరిభవన్ నుంచి మహాశివరాత్రి రోజున యాత్రను ప్రారంభించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి 29వ అఖండజ్యోతి యాత్ర ఘట్‌కేసర్ పట్టణం మీదుగా యాదాద్రికి వెళ్లింది. ఈసందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ దంపతులు యాత్రకు స్వాగతం పలికి పూలమాళ, కొబ్బరి కాయతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవారి విగ్రహాలను అలంకరించి దేదీప్యమానం వెలిగే అఖండజ్యోతి ప్రత్యేకంగా అలంకరించిన శకటంపై వేదపండితుల మంత్రోచ్చారణాలు, మేళతాళాలు, దీక్షదారులు, కళాకారులతో యాత్ర సాగింది. పలు చోట్ల పట్టణ ప్రజలు యాత్ర వాహనం వద్ద వచ్చి దర్శనం చేసుకోగా ప్రసాదం పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, భజరంగ్‌దళ్ అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్, మాజీ వార్డుసభ్యులు బూర్గు చంద్రశేఖర్‌గుప్త, నాయకులు పాటి మహిపాల్‌రెడ్డి, సోమసాని రమేశ్, మల్లికార్జునరాజు, జీవన్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, బొక్క సత్తిరెడ్డి, విజయ్‌కుమార్‌లు స్వాగతం పలికారు. యాత్ర ప్రముఖులు వెంకట్‌రెడ్డి, యాదయ్య, చంద్రశేఖర్‌రావు, గుండు ముత్తయ్యగౌడ్, మారం లక్ష్మారెడ్డి, కాసుల సత్యనారాయణగౌడ్, గణపతి, ధరణి తదతరులు యాత్రలో పాల్గొన్నారు. యా త్ర ఆదివారం రాత్రి ఘట్‌కేసర్‌లో బస చేసి ఉదయం బయలుదేరగా సోమవారం ఉదయం ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో రైల్వేగేటు ఎదురుగా జాతీయరహదారిపై 1వ వార్డు కౌన్సిలర్ చ oదుపట్ల వెంకట్‌రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అఖండజ్యోతి యాత్ర యాదగిరిగుట్టకు వరకు కొనసాగింది.


ఘట్‌కేసర్‌లో అఖండజ్యోతి యాత్రకు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

# బాబగూడ, తుర్కపల్లి గ్రామాల్లో ప్రారంభమైన కంటి వెలుగు


.బాబగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమైన దృశ్యం, పాల్గొన్న సర్పంచు లతరవి, తదితరులు


తుర్కపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభమైన దృశ్యం, వేరువేరుగా పాల్గొన్న సర్పంచు, ఉపసర్పంచు, పలువురి దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను గ్రామాల్లో దశల వారీగా చేపడుతున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడలో, తుర్కపల్లి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమైనాయి. అయితే జనరవరి 19వ తేదీన జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రతి మండలంలో, ప్రతి మున్సిపాల్టీల్లో కొన్ని కొన్ని గ్రామాలను, వార్డులను తీసుకుని దశలవారీగ అన్ని గ్రామాల్లో శిబిరాలు చేపట్టటానికి ప్రణాళికలు రూపొందించి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగ శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం అయింది. బాబగూడ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఈ నెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కొనసాగించనున్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న బాబగూడ గ్రామ సర్పంచు లతరవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి బాధతో ఉన్న వారికి ఆరోగ్య సేవలు అందించటానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని, ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాబగూడలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు ఎంపిటిసి ఇందిర, వార్డుసభ్యులు దయాకర్‌రెడ్డి, రాజు, దయానంద్, సులోచన, అంజలి, కోఆప్షన్‌సభ్యులు వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మహేశ్వరి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు దీపక్‌రెడ్డి, వైద్యులు సంగీత, సూపర్‌వైజర్లు రాకేష్‌సింగ్, రాణి, ఏఎన్ఎం స్వరూప రాణి, పారిజాత, డి ఈ ఓ సరిత, ఆశావర్కర్లు చిట్టెమ్మ, సుజాత, జ్యోతి, మాలతి పాల్గొన్నారు.

**..తుర్కపల్లిలో..**

తుర్కపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరం సోమవారం ప్రారంభమైంది. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించటం జరిగింది. దీనిలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, పంచాయతీ కార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, వైద్యులు సృజన, ఎంపిహెచ్ సూపర్‌వైజర్, ఏఎన్ఎం లలిత, ఆశావర్కర్లు సంతోష, మరి కొందరు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తుర్కపల్లిలో ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు ఎండి యూసుఫ్‌బాబలు సూచించారు. ప్రభుత్వం కంటి వెలుగు శిబిరం నిర్వహించి అవసరం ఉన్న వారికి కళ్ల అద్దాలు ఇస్తున్నందున కంటి పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, పంచాయతీ కార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, వైద్యులు సృజన, ఏఎన్ఎం లలిత, ఆశవర్కర్లు సంతోష, మరి కొందరు తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం
### -నిందితుడు పరార్? పోలీసుల గాలింపు
### -యాలాల మండలంలో ఆలస్యంగా వెలుగుచూసిన వైనం

**యాలాల ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పేర్కంపల్లి తాండాలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితురాలి కుటింబీకులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..యాలాల మండలం పేర్కంపల్లితాండాకు చెందిన ఓ మైనర్ బాలిక మండలంలోని పదవ తరగతి చదువుతున్నది. ఈ నెల 14వ తేదీన పాఠశాల నుంచి విద్యార్థినీ విద్యార్థలను ఉపాధ్యాయ బృందం విహార యాత్రకు తీసుకెళ్లారు. అదే రోజు అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో పిల్లలందరూ టూర్ నుంచి తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. స్కూల్ నుంచి విద్యార్థులందరినీ ఎవరి ఇంటికి వారిని పంపిస్తున్న క్రమంలో వాహన సౌకర్యం లేకపోవడంతో వీర్‌శెట్టిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు, పేర్కంపల్లి తాండాకు చెందిన ఓ బాలిక పాఠశాల వద్దే వేచి ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలో పేర్కంపల్లి గ్రామానికి చెందిన సర్పంచు కుమారుడు బిజె.రఘు పాఠశాల ముందు నుంచి తన కారులో పేర్కంపల్లి గ్రామానికి వెళుతున్నాడు. గతంలో ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థి కావడంతో హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం ఆ యువకున్ని సహాయం కోరారు. పాఠశాల వద్ద ఉన్న వీర్‌శెట్టిపల్లి, పేర్కంపల్లి తాండాకు చెందిన బాలికలను వాళ్ల ఇంటివద్ద అప్పగించాలని సదరు యువకున్ని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కోరారు. అందుకు అంగీకరించిన ఆ యువకుడు నలుగురు బాలికలను తన కారులో తీసుకెళ్లిన ఆ యువకుడు ముగ్గురు బాలికలను వీర్‌శెట్టిపల్లిలోని వారి ఇంటివద్ద అప్పగించాడు. పేర్కంపల్లి తాండాలో అప్పగించాల్సి బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. రాత్రి 3 గంటల ప్రాంతంలో నిర్మానుష్య ప్రదేశంలో బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధిత కుటింబీకులు తెలిపారు. గత నాలుగైదు రోజులుగా తమ కుమార్తె ప్రవర్తనలో మార్పు రావడంతో తల్లిదండ్రులు నిలదీసి ఆరా తీయగా తనపై సదరు యువకుడు అఘాయిత్యానికి పాల్పడినట్లు వెల్లడించింది. తమ కుమార్తెపై అత్యాచారానికి పాల్పడిన యువకునిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆ బాలిక తల్లిదండ్రులు సోమవారం యాలాల పోలీసులకు పిర్యాదు చేశారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకునిపై అత్యాచారం, ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల ఎస్ఐ.అరవింద్ తెలిపారు. ఇదిలా ఉండగా నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఉపాధ్యాయుల అజాగ్రత్త కారణంగా ఓ మైనర్ బాలిక బలైందని పలువురు ఆరోపిస్తున్నారు.

# జీపు బైక్ ఢీ కొని ఒకరి మృతి
### ..మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్దేముల్, పిబ్రవరి 20, ప్రభాతవార్త:** జీపు బైకు ఢీ కొని ఒకరు మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన ఈడిగి మహేష్, బోయిని అజయ్, బుద్దారం గ్రామానికి చెందిన మంతటి శ్రీనివాస్ ( 18) తమ బైక్‌పై ఇంటర్ సప్లిమెంటరి పరిక్షలు రాసి తాండూరు నుంచి పెద్దేముల్ వస్తుండగా, పెద్దేముల్ నుంచి తాండూరుకు వెళుతున్న జీపు బుద్దారం వాగు సమీపంలో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో బుద్దారం గ్రామానికి చెందిన మంతటి శ్రీనివాస్ మృతిచెందారు. బుద్దారం గ్రామానికి చెందిన జీపు డ్రైవర్ కమ్ ఓనర్ తలారి శ్రీనివాస్, నాగులపల్లి గ్రామానికి చెందిన ఈడిగి మహేష్, బోయిని అజయ్‌లకు తీవ్రగాయాలు కావడంతో తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినల్లు ఎస్ఐ తెలిపారు.

## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను కడతేర్చిన భర్త

**మొయినాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మద్యానికి డబ్బులు ఇవ్వలేదని ఒ రాక్షసభర్త భార్యను హతమార్చిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషనన పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాచార, ఖోస్గి కి చెందిన మహ్మద్ హుస్సెన్ (57) తన భార్య అయిన హుస్సేన్ బి.(50) తో కలిసి బ్రతుకు దెరువు కోసం మొయినాబాద్ కు వచ్చి విజయనగర్ కాలనీలో ఒక గుడిసె వేసుకొని బిక్షాటన చేసుకుంటు జీవణం సాగిస్తున్నారు, తేది 20,02,2023 నాడు మద్యానికి బానిసైన హుస్సేన్ బి. భర్త హుస్సేన్ మధ్యాహ్నం దాదాపు 3గంటల 30 నిమిషాలకు తన భార్యను మద్యానికి డబ్బులు ఇవ్వమని అడుగగా తన వద్ద డబ్బులు లేవు అని తన భార్య చెప్పగా వెంటనే కోపం తెచ్చుకున్న మహమ్మద్ ముస్సేన్ కర్రతో తన భార్య కాలపై కొట్టగా తన భార్య హుస్సేన్ కిందపడి పోవడంతో తన భార్యపై రుబ్బురోలు రాయితో చాతిపై మరియు ముఖం పై కొట్టగానే అక్కడికక్కడే మరణించింది, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చురుకొని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

# సెల్‌ఫోన్ దొంగల రిమాండ్
### రూ. 11 లక్షల సొత్తు స్వాధీనం


దొంగల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 20. ప్రభాతవార్త :** జల్సాలకు అలవాటు పడి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనె ఉద్దేశ్యంతో బైకులు, దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను మేడ్చల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మిరాపురంకు చెందిన షేక్ ఇక్బాల్ (22), కృష్ణ జిల్లా అవనిగడ్డకు చెందిన బెల్లంకొండ శివనాగ మల్లేశ్వర్ రావు (22), నిజామాబాద్ జిల్లా బాన్సువాడ మండలం రేంజల్ ప్రాంతానికి చెందిన వడ్ల రవికుమార్ (19)లు ముగ్గురు స్నేహితులుగా పరిచయమయ్యారు. అందులో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న షేక్ ఇక్బాల్, సెంట్రింగ్ డబ్బాలను తరలించే వాహనం డ్రైవర్‌గా పని చేసే రవికుమార్‌లు జగద్గిరిగుట్టలో ఉంటుండగా, హోటల్‌లో వంటవాడిగా పనిచేసే మల్లేశ్వర్ రావు ఎల్‌బీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. స్నేహితులుగా ఏర్పడిన ఈ ముగ్గురు మద్యానికి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో వీరు ఎలాగైన సునాయసంగా డబ్బులు సంపాదించాలనె ఉద్దేశ్యంతో షేక్ ఇక్బాల్ సహకారంతో వాహనాల దొంగతనాలను మొదలుపెట్టారు. ఇందులో భాగంగా వీరు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధితో పాటు సంగారెడ్డి, సూర్యాపేట్, గుమ్మడిదల, మెదక్ తదితర ప్రాంతాల్లో వాహనాలతో పాటు సెల్‌ఫోన్ దొంగతనాలకు కూడ పాల్పడ్డారు. దీంతో ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో వీరిపై కేసులు కూడ నమోదయ్యాయి. ఈ క్రమంలో బాధితుల ఫిర్యాదుల మేరకు సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో వీరిపై నిఘా పెట్టి ఎట్టకేలకు మేడ్చల్ పరిధిలో వీరిని పట్టుకున్నారు. కాగా వీరి నుండి సుమారు రూ. 11.20 లక్షల విలువ గల నాలుగు బజాజ్ పల్సర్ బైక్‌లు, మూడు ఆటోలు. మూడు హోండా ఆక్టీవాలు, ఒక టీవీఎస్ ఎక్స్‌ఎల్, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు మేడ్చల్ జోన్ ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికయుతంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** పరీక్షల ఒత్తిడిని జయించేందుకు ప్రణాళికబద్దంగా చదువుకోవాలని ప్రముఖ మానసిక వ్యక్తిత్వ నిపుణులు డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్పూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉత్తమ మార్గాలు' అనే అంశంపై విద్యార్థినులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రాజు మాటా ్లడుతూ పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించి, ప్రణాళి క ప్రకారం చదువుకోవాలన్నారు. సమయం వృధా చేసుకోకుండా సామాజిక మాధ్యమాలలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈకార్య క్రమంలో స్పూర్తి సంస్థ వ్యవస్థాపకులు కుంటోళ్ల యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, టీచర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, నమ్మకాన్ని అందించడమే లక్ష్యం

**నాగారం ఫిబ్రవరి20, ప్రభాతవార్త :** ప్రముఖ పాల ఉత్పత్తుల ఉత్పిత్తిదారు శ్రీ రాధే డైరీ ఫామ్ అండ్ ఫుడ్స్ లిమిటెడ్ (వాస్తు డైరీ) తన కొత్త ఉత్పత్తి వాస్తు ప్రీమియం గోల్డ్ నెయ్యిని విడుదల చేసింది. వాస్తు ప్రీమియం గోల్డ్ నెయ్యి రెండు రకాల్లో వస్తుంది. ఇది అత్యుత్తమ నాణ్యమైన వెన్నతో తయారు చేయబడింది. మరియు తినేది మనమే అనే కంపెనీ నమ్మకం యొక్క ఫలితం లాంచ్ సందర్భంగా చైర్మన్ భూపత్ సుఖాడియా మాట్లాడుతూ... కంపెనీ తన కొత్త ప్రీమియం ఉత్పత్తుల ద్వారా నాణ్యత, ఆరోగ్యం నమ్మకాన్ని అందించడానికి కట్టుబడి ఉందని అన్నారు. నెయ్యి నాణ్యత ,పాలు లభించే పశువుల నాణ్యత మరియు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని ఆయన చెప్పారు.

## శ్రీరంగవరంలో క్రికెట్ టోర్నమెంట్


విజేత జట్టుకు కప్‌ను అందజేస్తున్న జడ్పీటిసి, సర్పంచ్

**మేడ్చల్, ఫిబ్రవరి 20. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో సోమవారం జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 10 జట్లు పాల్గొనగా అందులో పవర్ హిట్టర్ జట్టు విజేతగా గెలుపొందగా, రన్నర్‌గా స్కార్పియాన్స్ జట్టు నిలిచింది. గెలుపొందిన వారికి విజేత జట్టుకు జడ్పీటీసీతో పాటు సర్పంచ్ విజయేందర్‌రెడ్డిలు కప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి ప్రకాష్, వార్డు సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం


శామీర్‌పేట ఫారెస్ట్ రేంజ్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వనదర్శిని కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీహెచ్ఎస్ మజీద్‌పూర్ విద్యార్థుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** అటవీ శాఖ ఆధ్వర్యంలో శామీర్‌పేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని జెఎల్‌టిసిలో (దుప్పుల పార్కు) వన దర్శిని కార్యక్రమం సోమవారం జరిగింది. శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అన్యధా ఫౌండేషన్ ప్రసాద్, నస్రీన్, స్కవాన్, మనోజ్, వినయ్‌ల పర్యవేక్షణలో అటవీశాఖ రేంజ్‌లో నిర్వహించటం జరిగింది. దీనిలో 60మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. అటవీ గురించి, జంతువల గురించి అటవీ సంబంధిత అధికారులు వివరించారు. దీనిలో విద్యార్థులకు నేచరల్ వాక్, ప్లాంట్ ఐడింటిఫికేషన్, బర్డ్స్ ఐడింటిఫికేషన్, క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. దీనిలో వారితో పాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయభాస్కర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, స్నేహశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిర్మూలించాలి : ఎంపిపి
### -అక్రమ రవాణాను అరికట్టాలి



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** బాలికలను విద్యలో, క్రీడల్లో ప్రోత్సహించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో సోమవారం మైచాయిసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన గ్రాస్‌రూట్ స్టేక్ హోల్డర్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు అవగాహన కల్పించారు. ఎంపిపి మాట్లాడుతూ కుటుంబసభ్యులకు అవగాహన లేక మైనర్ బాలికలకు చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేసి బాధ్యతలు తీర్చుకుంటున్నారని గ్రామాల్లో జరుగుతున్న బాల్యవివాహాలను నివారించాలన్నారు. బాలికలను మభ్యపెట్టి అక్రమ రవాణా చేసే వారిపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబంలో, విద్యాసంస్థల్లో బాలికలను బాలురతో సమానంగా చూడాలని, బాలికలపై లైంగిక దాడులను అరికట్టాలని సూచించారు. ఈసమావేశంలో మైచాయిసెస్ ఫౌండేషన్ రాష్ట్ర సమన్వయకర్త మంగులేష్, క్రాంతి, గ్రీన్‌లైఫ్ సమన్వయకర్త వంశీ, వెంకట్, జీవిత, న్యాయవాది విజయరాజ్, సీడీపీ పర్యవేక్షకురాళ్లు సంధ్య, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి అలయం ప్రాంగణంలో జాతర వచ్చిన భక్తుల కోరకు ఏర్పాటు చేసిన అన్నదానంను ప్రారంబీంచిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, మంగళి యాదగిరి, ఎండి, ఖలీల్, బండారి వెంకట్‌రెడ్డి తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, UPPAL AT L.B.NAGAR**
**O.S.NO. 107 OF 2023**
**Between :**
Smt. Yedla Kavitha & others ...PLAINTIFFS
AND
Vallapu Ilaiah Yadav & others ...DEFENDANTS
To
All concerned ...DEFENDANT NO.3
**NOTICE**
That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Yedla Ashok who died intestate on 21-02-2019 at his residence due to ill-health by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and others and the said suit is posted on 16-03-2023 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 16-03-2023 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.
**SCHEDULE OF PROPERTY**
All that piece and parcel of Open Plot No.20 Part in Survey No.809, admeasuring 160sq. yards or 133.76 sq. meters, situated at Korremla village, Choudariguda Grampanchayath, Ghatkesar Revenue Mandal, Medchal-Malkajgiri (Previously Ranga Reddy) District and bounded by: North: Plot No.20 Part, South : 60' wide Road, East : 25' wide Road, West : Neighbour's Land.
(By Order of The Court)
(M.Shiva Shankar)
(N.Naresh Kumar)
(CH.Bal Reddy)
Advocates,
Plot No.5, Tulaja Bhavani Colony, Hastinapuram, Hyderabad.
COUNSEL FOR THE PLAINTIFFS

**BEFORE THE HON'BLE JUDGE PRL. DISTRICT JUDGE CUM (XVI A.D.J.) FAMILY COURT, MALKAJGIRI**
**F.C.O.P. No. 483 / 2020**
Between:
**Smt. E.N. Madhuri** ...Petitioner
AND
**N. Girish** ...Respondent
To,
**Sri. N. Girish,** S/o N.R.K. Prasad, R/o H.No.6-71, Mokila Tanda, Shankarpalli, R.R. District, Telangana,
Take notice that the petitioner filed petition for Divorce against you which is pending before the above Hon'ble Court, posted to 03.03.2023 for your appearance. You are asked to attend physically on 03.03.2023 at 10.30 A.M. before the Hon'ble Judge, (A.D.J.), Malkajgiri either personally or by a counsel or otherwise the Hon'ble Judge may be pleased to proceed for further proceedings, hence intimated.
(By Order of the Hon'ble Court)
**Ambadipudi Rama Murthy**
**Advocate for Petitioner**
Ram Nagar, Hyderabad-20.
**Cell: 94405 64808.**

## పనులు పెండింగ్ లేకుండా చూడాలి
### కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలోని అన్ని మండలాలలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఇతర ప్రాధాన్యత పనులను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చేపడు తుండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఆర్డిఓలు అన్ని మండలాల తహసీల్దార్లు,కలెక్టర్ కార్యాలయ సూపరింటెం డెంట్లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల స్థాయిలో ప్రతి రోజు చేపట్టే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రాధాన్యత గల పోడు భూములు, ల్యాండ్ ఎక్విజేషన్,ఎన్నికలకు సంబంధించిన పనులతో పాటు ధరణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి సంబంధించిన జీఎల్ఎం.మ్యుటేషన్స్,సక్సెషన్ ఇలాంటి అన్ని పనులను చేపట్టాలని అన్నారు.ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు.ఒక్క గుంట కూడా తారుమారు కాకుండా పనులు చేయాలని ఆదేశించారు.అన్ని తహసీల్దార్ కార్యాలయాలలో నిర్వహించే ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ప్రజలకు కలిగేలా పని చేయాలని సూచించారు.ఇక నుండి అన్ని ధరణి సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావాలని,ప్రజలు జిల్లా కేంద్రం వరకు రాకుండా చూడాలన్నారు. అలాగే అన్ని మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అన్ని శాఖల సిబ్బంది ప్రతి ఒక్కరూ అటెండెన్స్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఈ రోజు నుండి వందశాతం అటెండెన్స్‌ను యాప్ ద్వారా నిర్వహించాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారితో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలమర్చుకోవాలి : మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలమర్చుకోవాలని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.సోమవారం మేడ్చల్ ,మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన నరశీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే అందరికి సర్వశుభాలు కలుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**మేడ్చల్ ఫిబ్రవరి20,ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మహబూబ్ నగర్,హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్‌లోని పలు పాఠశాలలను టిచర్లతో కలిసి అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి తిరగారు ఈ సందర్భంగా ఆయన మొదటి ప్రాధాన్యత ఓటు వేయగలరని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడప నవీన్ ,గోపాల్,రామ్మోహన్ రావు,సంజీవ రెడ్డి,హెచ్ఎం రామారావు,హెచ్ఎం శ్రీధర్,బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు జాకెట్ ప్రేమ్ దాసు బిజెవైఎం రాఘవ రెడ్డి,మహేష్, ఈశ్వర్,తదితరులు ఉన్నారు.

## ప్రజలందరికి పరమశివుని ఆశీస్సులు ఉండాలి
### -శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**చౌడపూర్ ఫిబ్రవరి20,ప్రభాతవార్త :**
మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని మందిపాల్ ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శోభాయమానంగా నిర్వహించిన శివపార్వతుల పల్లకి సేవ,ఊరేగింపు కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మందిపాల్ గ్రామంలో నిర్వహించే ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఓంకారేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం శివపార్వతుల పల్లకి సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి పరమశివుని ఆశీస్సులు ఉండాలని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రంగురంగుల కాంతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ,అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించిన వీరశైవ సమాజ సభ్యులను అభినందించారు.వీరశైవుల విన్యాసాలు, మహిళల కోలాటాలతో శివపార్వతుల శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్,అనిల్ రెడ్డి,నాగరాజు,మఠం రాజశేఖర్,కోకటం శివశంకర్, రాజు,వెంకట్,పాండు,అశోక్,శ్రీకాంత్,నరసింహ,పెద్ద ఎత్తున గ్రామస్తులు యువకులు ,మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడుల విద్యార్థులను తీర్చిదిద్దాలి
**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు**

**వికారాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి, కొత్తగడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వి.నందు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి వారి పిల్లలే విద్యన భ్యసిస్తారని, వారికి అంకిత భావంతో విద్య భోధించాలని సూచించారు. మట్టిలో మాణిక్యాలు ఉంటాయన్నది ఎంత నిజమో..ప్రభుత్వ పాఠశాల ల్లో ఎంతో మేధాశక్తి ఉన్న విద్యార్థులు ఉంటారని, అలాంటి వారికి ఉన్నతమైన విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి దేశ భవిష్యత్తు అనే భావనతో ఉపాధ్యాయులు విద్య బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మురళి, యువ నాయకులు రాజు తదితరులు ఉన్నారు.



నోట్ పుస్తకాలు, ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేస్తున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్యన్ నందు

## అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రామ్ పోర్టర్‌లో నమోదు చేసుకోవాలి : కలెక్టర్

**వికారాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
అసంఘటిత రంగ కార్మికులందరు ఈ-శ్రమ్ పోర్టల్ లో వారి పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా నమోదైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రమాదవ శత్తు మృతి చెందినట్లయితే వారి కుటుంబానికి రూ.2 లక్షల ఉచిత భీమా కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని రకాల సామజిక భద్రత, సంక్షేమ పథకాల ం వర్తింప జేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 85 వేల కార్మికులు మాత్రమే పోర్టల్ లో వారి పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని, ఇట్టి అవకాశం కార్మికులు అందరు ఉపయోగించుకొనేలా సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగ సన్నకారు రైతులు, భవన కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, అంగన్వాడీ, బీడీ కార్మికులు ఎక్కువ మొత్తంలో ఈ-శ్రమ్ లో నమోదు అయ్యేలా చూడాలని అధికారులు ఆదేశించారు. నమోదు కొరకు ఎలాంటి డబ్బులు అవసరము లేదని, స్థానికంగా ఉండే మీ-సేవా, కామన్ సర్వీస్ సెంటర్లు, ఈశ్రమ్ వెబ్ సైట్ లలో నమోదు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

చేసుకోవాలన్నారు. ఈకేవైసీ ఆధార్ కార్డు తో పాటు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, మొబైల్ నెంబర్ అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9700112524 శ్రీనివాస్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్ఓ అశోక్ కుమార్, జడ్పీ సీఈ ఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ కృష్ణన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డీపీవో తరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంకల్ గ్రామంలో వైభవంగా శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవం
### రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



కంకల్ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,వీరన్న,భక్తులు తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో వెలసిన శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది.ఉదయం 5గంటలకు ప్రారంభమైన ఈరథోత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది.శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు భారీఎత్తున పాల్గొని పోటీపడ్డారు. వీరబద్రేశ్వర ఆలయంనుండి ప్రారంభమైన రథోత్సవం స్థానిక పంచాయతీ కార్యాలయం,అంగడి బజార్,బస్టాండ్ మీదుగా గ్రామంలోని వీధులన్ని కలియతిరుగుతూ బాజాభజంత్రీలు ,డప్పుచప్పుళ్ల,భజన,సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరు చివరలోఉన్న మల్లన్నగుడి వద్దకు వెళ్లివచ్చింది.గడప గడపకు దర్శనమిస్తున్న శ్రీ వీరబద్రేశ్వరస్వామి వారికి భక్తులు దండకాలువేస్తూ కొబ్బరి,గుమ్మడి కాయలు కొడుతూ,పూలు చల్లుతూ,మంచినీటితో శాకలుపెడుతూ స్వాగతం పలికారు.దీంతో గ్రామంఅంతా శివనామ స్మరణతో మార్మోగింది.పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,పూడూరు మండల పరిషత్తు అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం,జడ్పీటీసీ మేఘమాల ప్రభాకర్‌గుప్తా,కంకల్,సర్పంచ్ సంతోష వీరన్న,మండల పరిషత్తు మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్,నాయకులు ఎన్ నర్సింలు,శ్రీనివాస్,బాలయ్య,బి నర్సింలులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారి రథాన్ని లాగారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె అనీల్‌రెడ్డి కృషిరత్న ఆవార్డు గ్రహిత సిఎచ్ నర్సింహ్మ,రఘులతో కలిసి స్వామివారిని దర్శించుకోగా,భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మారుతీ కిరణ్ బూనేటి,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు అనీల్,నాయకులు మల్లేశం,రవిందర్‌లతో కలిసి,పరిగి నియోజకవర్గ నాయకులు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డిలు వేరువేరుగా దర్శించుకొని స్వామివారికి పూజలు చేశారు.ఆలయంలో కంకల్,పూడుగుర్తి, కడ్మూరు,పెద్ద ఉమ్మెంతాల్,సిరిగాయపల్లి, చింతల్‌పల్లి,మంచన్‌పల్లి తదితర గ్రామాల భజన బృంధాలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలా పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా.పూజారి కుమారస్వామి భక్తులకు తీర్థ ప్రసాధాలు అందజేశారు.మంగళవారం స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## 23నుండి షాబాద్‌లో పీఆర్ఆర్ జిల్లా స్థాయి క్రీడాపోటీలు

**షాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
దివంగత నేత రాజేందర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 23 నుండి జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మినీ స్టేడియాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 23నుండి నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడాపోటీలను స్టేడియంలో నిర్వహిస్తున్నందున క్రీడాకారులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆటలు జరిగే క్రీడాప్రాంగణాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని యువతను క్రీడల్లో రాణించాలని దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఎంతో కృషి చేసేవారన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి సంవత్సరం జిల్లాస్థాయి క్రీడలను నిర్వహించి, గెలుపొందిన, మంచి ప్రతిభ కనబర్చిన జట్లకు, క్రీడాకారులకు క్రికెట్ మొదటి బహుమతి రూ.లక్ష నగదుతో పాటు ట్రోఫీ, రెండవ బహుమతి రూ.75వేల నగదుతో పాటు బహుమతులు, ప్రోత్సహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఎంట్రీ నిర్వాహక కమిటీ 9949086569, 9849111018,9849711579 ఎంట్రీ నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు మార్చి 1న నిర్వహించే పట్నం రాజేందర్‌రెడ్డి స్మారక సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఆర్ఆర్ యూత్ అధ్యక్షుడు జడల రాజేందర్‌గౌడ్, స్టేడియం అభివృద్ధి కమిటీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, రమేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తొంట వెంకటయ్య, మైనార్టీ సెల్ మండల



షాబాద్‌లో పీఆర్ఆర్ మినీ స్టేడియంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

అధ్యక్షులు ముక్రంఖాన్, నాయకులు వెంకట్‌యాదవ్, సుదర్శన్, విశ్వం, చందు, సాయిచరణ్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రాఘవేందర్, మల్లేష్ యాదవ్, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

**గ్రామాల అభివృద్ధికి కృషి : జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి....**
గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నరేడ్లగూడ గ్రామానికి రూ.కోటితో బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నరెడ్లగూడ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాలు విధులు నిర్వహిస్తున్న కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలనివారు కోరారు. ఈమేరకు ఘట్‌కేసర్ మండల కార్యాలయంలో సోమవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిని కలిసిన అంగన్‌వాడీ టీచర్లు వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల సవరణలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం బిఎల్ఓలుగా బాధ్యతలు అప్పగించిందని విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే భోజనం టిహెచ్ఆర్ రూపంలో సరుకులు ఇంటికి ఇచ్చేవిధంగా చూడాలని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా స్థానిక గ్యాస్ ఏజెన్సీకి ఇవ్వాలని, వంట చేయడానికి ఇబ్బందులు ఎదురౌతున్నందున డబుల్ సిలిండర్లు అందజేయాలని కోరారు. అ ంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించిన విద్యుత్‌బిల్లులు మాఫీ చేసి ఇక మీదట ఉచిత కరెంటు సరఫరా చేయాలన్నారు. పిల్లల బోజనానికి అవసరమైన వంట సరుకులు, కూరగాయల ధరలు పెంచడంతో పాటు బిల్లులు ప్రతినెలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లకు ఆరోగ్యకార్డులు,



అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

పిఎఫ్, ఈఎస్ఐ, పదవీవిరమణ ప్రయోజనాలు తదితర సౌకర్యాలు కల్పించాలని వారు ఎంపిపిని కోరారు.

## అవుశాపూర్‌లో లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతికి ఘన స్వాగతం పలికిన నేతలు



.అవుశాపూర్ యాదాద్రీ శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలికి పూజలు చేసిన ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామం మీదుగా యాదాద్రీ క్షేత్రానికి వెళ్తున్న శ్రీ యాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి 29 వ అఖండ జ్యోతి యాత్రకు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి సోమవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ఎంపీపీ పూజలు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ యాదాద్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి యాత్ర తమ మీదుగా వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ స్వామి అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలికి పూజలు చేసిన వారిలో ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డితో పాటు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, సంతోశ్, నవీన్ గుప్తా, కొత్త బిక్షపతి గుప్తా, వెంకటేశ్ గౌడ్, భాను ప్రకాశ్, సాకేత్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో చేవెళ్ల గ్రామానికి చేందిన అత్తెల్లి జగన్నాథ్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానంను ప్రారంబించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎంపిపి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మాలతీ, సర్పంచ్ శైలజ (చేవెళ్ళ – ప్రభాతవార్త)

## జోరుగా కొనసాగిన కుస్తీ పోటీలు
**- కుస్తీ పోటీల్లో అంతరాష్ట్ర పహిల్వాన్‌లు**
**- వరుసగా కర్ణాటక పహిల్వాన్‌ల విజయం**
**- డిఎస్పి చేతుల మీద బహుమతులు ప్రధానం**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డిఎస్పి

**బషీరాబాద్,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలోని శ్రీ మహాదేవ లింగేశ్వర ఆలయంలో మూడు రోజులుగా మహాశివరాత్రి ఉత్సవాలు జోరుగా కొనసాగాయి దీనిలో భాగంగా సోమవారం నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు.ఈ కుస్తీ పోటీల్లో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పహిల్వాన్‌లు కుస్తీలల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్,తాండూర్ గ్రామీణ సీఐ రాంబాబు,బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి,ఎస్ఐ2 అన్వేష్ రెడ్డి హాజరయ్యారు.కుస్తీ పోటీల్లో సుమారుగా 150 నుండి 200 జట్టులు తలపడ్డాయి.చివరి రౌండ్‌లో గెలుపొందిన సిద్దప్ప కర్ణాటక వాసికి మొదటి బహుమతిగా చేతి కడియం,షీల్డ్ కవర్.రెండవ విజేత సచిన్ కు షీల్డ్ కవర్‌ను తాండూర్ డిఎస్పి అందించారు.ఈ కార్యక్రమం అనంతరం ఆలయ కమీటీ సభ్యులు కలశం వేలం నిర్వహించగా అదే గ్రామానికి చెందిన పట్లోళ్ల వీరారెడ్డి 50వేల ఒక్క రూపాయికి కలశం కైవశం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయకమీటీ సభ్యులు,గ్రామపెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పాలనను అంతమొందించాలి
### ...జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్



మాట్లాడుతున్న నందకుమార్

**పెద్దేముల్, పిబ్రవరి 20, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ కొనసాగిస్తున్న అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ నందకుమార్ పిలుపునిచ్చారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ గొబ్బురు రాము అధ్యక్షతన సోమవారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్,దుగ్గాపూర్‌లో మహేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాగోస బిజేపి భరోసా కార్నర్ సమావేశానికి నందకుమార్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా జడ్‌పి మాజీ వైస్ చైర్మెన్ నందకుమార్,బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి రమేష్‌లు మాట్లాడుతూ 1200 మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చిన తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసిఆర్ గడిలో తాకట్టు పెట్టారని విమర్శించారు. నిరుద్యోగ భృతి,దళితులకు మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, అర్హులైన వారికి పింఛన్లు అందించడంలో కేసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రజలను వంచించి మోసం చేయడమే కేసిఆర్ నైజమని ఆరోపించారు. అవసరంలేని వాటికి అనవసరంగా ఖర్చు చేసి తెలంగాణను అప్పుల పాలు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని ఆరోపించారు. కరోనా విపత్కర సమయంలో 80 కోట్ల మందికి ప్రతినెలకు ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడిదేనని, సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యమని స్పష్టంచేశారు. నరేంద్రమోడి నాయకత్వంలో రాబోయే రోజులలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్, మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, సీనియర్ నాయకులు పటేల్ విజయ్‌కుమార్, మల్లేష్ యాదవ్, మహేష్,యాదయ్య గౌడ్,శ్రీకాంత్, ప్రదీప్, నరేష్,శ్రీనివాస్, యువనాయకులు విక్రమ్‌రెడ్డి, జుంటుపల్లి రవిందర్,కుర్వ శ్రీశైలం,గోపాల్ పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు
**- బిజెపి నాయకులు మురళీకృష్ణగౌడ్**
**- రెండు వారాల తరువాత జైలు నుండి విడుదల**
**- భారీ ఎత్తున స్వాగతం పలికిన నేతలు**

**తాండూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
అక్రమ కేసులకు భయపడేది లేదని బీజేపీ నాయకులు మురళీకృష్ణగౌడ్ అన్నారు. యాలాల మండలం దేవనూర్ గ్రామంలో జరిగిన శివ స్వాముల ఘటనలో జైలు వెళ్లిన మురళీకృష్ణగౌడ్ రెండు వారాల తరువాత సోమవారం జైలు నుండి విడుదలయ్యారు. ఈ క్రమంలో మురళీకృష్ణగౌడ్ అభిమానులు, బీజేపీ నాయకులు పరిగి జైలు వద్ద ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లడం భగవంతుడు ఇచ్చిన శిక్షణగా భావిస్తున్నానని అన్నారు. తాండూరు ప్రజలకు, యువతకు న్యాయం చేస్తాడని ఎమ్మెల్యేగా పైలట్ రోహిత్‌రెడ్డిని వెన్నంటు ఉండి గెలిపించినందుకు తనకు ఈ శిక్ష పడాల్సిందేనని పేర్కొన్నారు. జైలు జీవితంలో ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదని పేర్కొన్నారు. తాండూరులో బీజేపీ సత్తా ఏమిటో తెలిసేలా చేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, తాండూరు పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, నాయకులు, శివ స్వాముల కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

## బెస్టు సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు మాజీ సర్పంచ్ పెంటయ్య ఎంపిక

**పూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
బెస్టు సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ రాకంచెర్ల పెంటయ్య అలియాస్ రాజు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమి (బిఎస్ఎ) జాతీయ కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ఈ సందర్భంగా అవార్డు సెలెక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతీఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు,రచయితలకు,కవులకు,స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నరట్లు వివరించారు.2023 సంవత్సరానికి ఎంపికైన పెంటయ్యకు మార్చి 12వతేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 6వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా విద్యా రత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి సౌత్‌ఇండియాలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ,పుదుచ్చేరి రాష్ట్రాలనుండి సుమారు 6వందల మంది డెలిగేట్స్ కాన్ఫరెన్స్‌కు హాజరు అవుతారన్నారు. ఈ అవార్డు ప్రశంసా పత్రాన్ని హైద్రాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి కార్యాలయంలో అందజేయగా,ఈ కార్యక్రమంలో (బిఎస్ఎ) తెలంగాణ అధ్యక్షులు గౌతం మల్లేష్,స్వేరో సర్కిల్ జిల్లా అధికార ప్రతినిధి ఎరన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం : సర్పంచ్ జ్యోతిరాజేందర్‌రెడ్డి



పూడూరు మండలం తుర్క ఎన్కెపల్లి గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమని సర్పంచ్ జ్యోతిరాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని తుర్క ఎన్కెపల్లి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరీ అయిన రూ.10 లక్షల నిధులతో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణపు పనులను మండల రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మించడంవల్ల ఎక్కువ రోజులు మన గలిగే అవకాశం ఉంటుందన్నారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం రైతు బంధు,రైతు భీమా,రైతు వేదికలు వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సభ్యులు తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు: సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**
పంచాయతీ సభ్యులు తనపై చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరు గంటి వెంకటేశ్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ సభ్యులు తనపై కావాలనే లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనపై వారు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ నిర్వ హణకు తాను స్వంతంగా 25 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇంత వరకు వాటికి బిల్లులు డ్రా చేయలేదని అన్నారు. గత సంవత్సర కాలంగా పంచాయతీలో నిధులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఉన్న నిధులు పంచాయతీ సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులకే సరిపోతుందని అన్నారు. ప్రతి నెలా చేసిన ఖర్చుల వివరాలను నెలానెల నిర్వహించే పంచాయతీ సమావేశాల్లో సభ్యులకు వివరిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ సమావేశాల్లో చేసిన తీర్మానాల మేరకే పనులు చేపట్టినట్లు తెలిపారు. సభ్యులు తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ వివరించారు.